## సరస్వతి దేవాలయంలో భక్తుల ప్రత్యేకపూజలు

**మెదక్ రూరల్, జనవరి 29, ప్రభాత వార్త:**

మాఘమోని అమావాస్యసందర్భంగా బుధవారం పేరూర్ గరుడగంగా మంజీరా పుష్కరఘాట్ సరస్వతి దేవాలయంలో భక్తులు పవిత్ర విభూతి గుండములో స్నానాలు ఆచరించి విభూతిని ధరించి ప్రత్యక్ష నాగమాత, సరస్వతీమాత, గోమాతసేవ, అర్చన, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సరస్వతీ దేవాలయం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ దోర్భల రాజమౌళిశర్మ ఆధ్వర్యంలో సౌకర్యాలు అందించడంతో ఎలాంటి ఇబ్బందిలేకుండా భక్తులు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సరస్వతి దేవాలయం 23వ వార్షికోత్సవం 30-12-2025 మొదలుకొని 3-02-2025 వసంతపంచమి వరకు జరుపబడునని, భక్తులందరు కూడా 3-02-2025 తేదీన శ్రీవసంతపంచమి, సరస్వతీమాత జన్మ నక్షత్రము పేరూరు సరస్వతీ దేవాలయం 23వ వార్షికోత్సవంరోజున ఉదయం అమ్మవారికి అభిషేకము, అలంకారము, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసములు, శ్రీసరస్వతీమాత యజ్ఞము, మహాప్రసాద వితరణ, సాయంత్రము బండ్లు తిరుగుట కార్యక్రమం జరుపబడునని అన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి ఘన సన్మానం

**గజ్వేల్, జనవరి 29, ప్రభాతవార్త:**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీచైర్మన్ ఎన్‌సి.రాజమౌళిని, స్థానిక కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్యను బుధవారం విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గడియారం వెంకటచారి మాట్లాడుతూ ఐదుసంవత్సరాలనుండి గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతగానో కృషిచేశారని, వారిసారథ్యంలోనే విశ్వకర్మసంఘం కమిటీహాల్ నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. రాబోయేరోజుల్లో మరిన్ని ఉన్నతపదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి గడియారం విఠలాచారి, కోశాధికారి అరుణోజి లక్ష్మినరసింహాచారి, గడియారం నాగరాజుచారి, పల్లెపహాడ్ మాజీసర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్‌చారి, బిఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు గడియారం స్వామిచారి, వడ్ల నరసింహాచారి, అరుణోజి శ్రీనివాస్‌చారి, బాలచారి, పరిపూర్ణచారి, మహేష్‌చారి, నారాయణచారి పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్ధిపేట, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్ధిపేట నియోజకవర్గంలోని 5మండలాల్లో పలు బిటిరోడ్ల మరమ్మతులకు రూ.5కోట్ల 13లక్షల నిధులు మంజూరు వచ్చినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పలురోడ్లు చెడిపోవడంతో ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా మారిందన్నారు. చిన్నకోడూరు, నారాయణరావుపేట, నంగునూర్, సిద్ధిపేట అర్బన్, సిద్ధిపేట రూరల్ మండలాలపరిధిలోని వివిధగ్రామాలకు నిధులు మంజూరు వచ్చాయని, వెంటనే పనులుప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

## నీలం మధును కలిసిన ఎస్జిటియు నాయకులు



నీలం మధుముదిరాజ్‌తో ఎస్జిటియు నాయకులు

**వెల్దుర్తి, జనవరి 29, ప్రభాతవార్త:**

సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయసంఘం (ఎస్జిటియు) ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ రాష్ట్రనాయకులు నీలం మధుముదిరాజ్‌ను ఎస్జిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల కిష్టయ్య, మెదక్ జిల్లా అధ్యక్షులు జింక అశోక్, ముఖ్యనాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి సంఘండైరీని అందించి, క్యాలెండర్ ఇవ్వడం జరిగింది. పలు ఉపాధ్యాయ సమస్యలను, ప్రాథమికపాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. వారు త్వరలో ఉపాధ్యాయ సమస్యలపై స్పందిస్తూ త్వరలో సిఎంని కలిసి మీ సమస్యలను వివరిస్తానని, ఎమ్మెల్సీ ఓటు హక్కు కొరకు ఎల్లవేళలా మీ వెంట ఉంటానని వారు హామీ ఇవ్వడం జరిగింది.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మెదక్ రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:**

మెదక్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాపన్నపేట్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ(అండర్-16)పోటీలలో మంబోజిపల్లి గీతాపాఠశాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు అద్భుతంగా ఆడి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ మాధవి రామాంజనేయులు, సెక్రటరీ రామాంజనేయులు అభినందించారు. ఎంపికైన విద్యార్థులు బాలురవిభాగంలో శివకుమార్, నిఖిల్, దిలీప్‌సింగ్, బాలికలవిభాగంలో సహస్ర, రుచితలు వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో మెదక్‌జిల్లా తరపున పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

## ఉద్యోగ భద్రతకై జెఎన్టీయూలో బైక్ ర్యాలీ

**చౌటకూరు, జనవరి 29, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని సుల్తాన్‌పూర్ జెఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం యూనివర్సిటీ ఒప్పందకార్మికులకు ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్‌చేస్తూ క్యాంపస్‌లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. సరైన వేతనాలు అందించకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అర్హత కల్గిన అధ్యాపకులకు పిహెచ్‌డి గైడ్‌షిప్ ఇవ్వాలని మహిళా అధ్యాపకులకు వేతనంతో కూడిన ప్రసూతిసెలవులు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఒప్పందకార్మికుల సంఘం అధ్యక్షులు డాక్టర్ జె.సాయిచంద్ర, ఆయా విభాగాల అసిస్టెంట్ ప్రొఫెసర్, కాంట్రాక్ట్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## విధినిర్వహణలో ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు

**-నర్సాపూర్ ఎస్ఐ బి.లింగం**



ఎస్ఐ లింగంకు ఫిర్యాదుచేస్తున్న గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఎంపిఓ, తదితరులు

**నర్సాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:**

ప్రభుత్వ అధికారులు విధి నిర్వహణలో ఉండగా ఎవరైనా ఆటంకం కలిగించినా, అసభ్యంగా ప్రవర్తించినా, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నర్సాపూర్ ఎస్ఐ బి.లింగం హెచ్చరించారు. బుధవారం నర్సాపూర్‌మండలంలోనిర్వహించిన గ్రామసభలలో పంచాయతీ సెక్రటరీలపై పలుగ్రామాల్లోని ప్రజలు అసభ్యపదజాలంతో వారికి చెందవలసిన ప్రభుత్వపథకాల గురించి దూషించారని ఈనేపథ్యంలో నర్సాపూర్ మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, ఎంపిఓ అందరూ కలిసి పోలీస్‌స్టేషన్లో తమకు భద్రత కల్పించాలని కోరుతూ ఎస్ఐ బి.లింగంకు ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ బి.లింగం మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను తమ విధుల్లో ఉండగా ఎవరైనా ఆటంకం కలిగించినా, దూషించినా చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ లింగం హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లింగం హామీ ఇచ్చారు.

## తపాలా ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు

**వెల్దుర్తి, జనవరి 29, ప్రభాతవార్త:**

డిజిటల్ వయస్సులో చేతివ్రాత అనే అంశంపై తపాలాసంస్థ వెల్దుర్తిలోని కస్తూరిబాగాంధీ బాలికలపాఠశాలలో బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో 50మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. జాతీయస్థాయిలో 18సంవత్సరాలలోపు విద్యార్థులలోమొదటి నలుగురికి నగదుబహుమతులు అందజేయనున్నట్లు మెదక్ సౌత్ ఇన్స్‌పెక్టర్ సందీప్ కులకర్ణి తెలిపారు. కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ మంజర్, మేల్ ఓవర్సీస్ క్రిష్ణ, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శుల పనితీరే కీలకం

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ సెక్రెటరీల పనితీరు కీలకమని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో డివిజనల్, మండలస్థాయిపంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ గ్రామాలలో ప్రతిరోజు నిర్వహించే శానిటేషన్, హౌస్‌టాక్స్ కలెక్షన్, గ్రామపంచాయతీ ఇన్స్‌పెక్షన్‌లు, ట్రేడ్ లైసెన్స్, సెల్‌టవర్ లైసెన్స్, ఇంటిపర్మిషన్లు, మల్టీపర్పస్‌వర్కర్స్, శాలరీలు సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని అన్నారు. పంచాయతీ సెక్రటరీలు సంక్షేమపథకాలు అమలులో వారి పనితీరు హర్షణీయమని, ఇదేస్ఫూర్తి కొనసాగిస్తూ గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, మురుగుకాలువలు, రోడ్లు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, తడిచెత్త,పొడిచెత్త ట్రాక్టర్లద్వారా కలెక్ట్‌చేయడం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సంక్షేమపథకాల ఆన్‌లైన్ డేటా ఎంట్రీలో 100 శాతం పురోగతి సాధించాలని చెప్పడం జరిగిందని, పంచాయతీ సెక్రటరీలు విధులయందు సమయపాలన పాటించాలని, ఉదయం 9గంటలకల్లా కార్యాలయాలకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలనుంచి




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడంతోపాటు, వీధిదీపాలను తప్పనిసరిగా వెలిగేవిధంగా చూడాలని, ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎటువంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా పారదర్శకసేవలు అందించాలని సూచించారు. గ్రామాలు స్వచ్ఛతకునిలయాలుగా మారాలని,పంచాయతీ సెక్రటరీల పనితీరుతోనే అది సాధ్యపడుతుందని కలెక్టర్ హితబోధచేశారు. ఈకార్యక్రమంలో అదనపుకలెక్టర్ నగేష్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారి సురేష్, డిఎల్‌పిఓ నర్సాపూర్ సాయిబాబా, తూప్రాన్ యాదయ్య, అన్ని మండలాల ఎంపిఓలు, పంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**ప్రాథమికస్థాయిలో గుణాత్మకవిద్య అందించాలి..**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త:**

ప్రాథమికస్థాయిలో గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ స్పష్టంచేశారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాశాఖసమీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ మెదక్‌జిల్లాలో ఈవిద్యా సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన ప్రాథమికస్థాయి విద్యాబోధన పురోగతిపై సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ సభ్యులు పూర్తిస్థాయిలో వివరించడం జరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాబోవు విద్యాసంవత్సరంలో మొదటి, ద్వితీయతరగతి నుండి ప్రాథమికస్థాయిలో గుణాత్మకవిద్య అందించేదిశగా కార్యచరణ రూపొందించాలని జిల్లావిద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్‌మూర్తి, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ సభ్యులు ఈశ్వర్, నిషేత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో లక్షలాది భక్తుల పుణ్యస్నానాలు

**-వనదుర్గమ్మను దర్శించుకున్న అదనపు కలెక్టర్, ఎస్పీ**



ఆమ్మవారిని దర్శించుకుంటున్న అదనపు కలెక్టర్ నగేష్ దృశ్యం

**పాపన్నపేట, జనవరి 29, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ది గాంచిన ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉత్సవాలను ఆలయ ఈఓ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఆలయంలో అర్చకులు అమ్మవారికి అభిషేకాలుచేసి ప్రత్యేకంగా అలంకరించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి తెలంగాణతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితరప్రాంతాలనుంచి భక్తులు లక్షలసంఖ్యలో చేరుకుని మంజీరాలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

**-తప్పని తిప్పలు-నాలినడకే దిక్కు...**

మాఘస్నానాలు ఆచరించిడానికి నాలుగుచక్రాల వాహనాల్లో ఆలయానికి చేరుకున్న భక్తులకు తిప్పలు తప్పలేదు. వాహనాలను పార్కింగ్ చేసిన ప్రాంతం నుంచి ఆలయానికి కిలో మీటరు మేర కాలినడకన ఆలయానికి ప్రయాసపడుతూ చేరుకోవాల్సిన దుస్థితినెలకొంది. ఆలయానికి దూరప్రాంతంలో పార్కింగ్ ఏర్పాటుచేసిన అధికారులు, పోలీసులు పార్కింగ్ ప్రాంతం నుంచి ఆలయం వరకు చేరేందుకు ఆటోలుకాని మినీబస్సులుకాని ఏర్పాటు చేయకపోవడంతో వృద్ధభక్తులు, మహిళాభక్తులు ఆయాసపడుతూ అమ్మవారి సన్నిధికి చేరుకోవాల్సి వచ్చింది.

ప్రత్యేక దర్శనం కోసం దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు దర్శనంటికెట్ ధరను ఇష్టారీతిగా పెంచడంతో భక్తులకు అధికారులు శఠగోపం పెట్టారు. ప్రతినిత్యం ప్రత్యేకదర్శనానికి 80రూపాయలను వసూలుచేసి ఒక లడ్డూను అధికారులు అందించేవారు, అయితే భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఇదే అదునుగా తీసుకుని ప్రత్యేకదర్శనానికి 100రూపాయలను వసూలు చేయడమే కాకుండా అమ్మవారి లడ్డూను సైతం అందించలేదు. మాఘ అమావాస్యను పురస్కరించుకుని మెదక్ జిల్లా అదనపుకలెక్టర్ యం.నగేష్, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి, మెదక్ ఆర్డీఓ రమాదేవిలు ఆలయానికి చేరుకోగా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయమర్యాదలతో ప్రముఖులకు స్వాగతంపలుకగా అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**షవర్లు పనిచేయక జల్లుస్నానానికి ఇక్కట్లు...**

మాఘస్నానాలకోసం ఏర్పాటుచేసిన షవర్‌బాత్‌లు ఉత్సవ విగ్రహాలను తలపించాయి. ఆలయ పరిసర ప్రాంత పాయలవద్ద ఏర్పాటుచేసిన జల్లుస్నానాల షవర్‌బాత్, చెక్ డ్యాంవద్ద ఏర్పాటుచేసిన షవర్‌బాత్‌లు పనిచేశాయి కాని, ఘనపూర్ ఆనకట్టవద్ద, మొదటిబ్రిడ్జివద్దగల షవర్‌బాత్‌లు పనిచేయకపోవడంతో మహిళలు, చిన్నారులు స్నానాలు ఆచరించేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

అమ్మవారిని దర్శించుకునేందుకు సదూర ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు క్యూలైన్లో వేచి ఉండగా ఆలయ ఈఓ డ్రైవర్ భక్తులపై అత్యుత్సాహం ప్రదర్శించడంతో ఈఓ డ్రైవర్ భక్తుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తులు వస్తారని ముందే గ్రహించిన మెదక్ డిఎస్‌పి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో 231మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో గట్టి బందోబస్తును నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ఆలయసిబ్బంది సూర్యశ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, శాంరావు, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ, రాజు, నరేష్, మహేష్, రమేష్, బలరాం, నర్సింలు తదితరులు తగు సౌకర్యాలు కల్పించారు.

# కెనాల్ భూసేకరణ వేగంగా పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ మను చౌదరి**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలోని రంగనాయకసాగర్, మల్లన్నసాగర్ రిజర్వాయర్ల డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణప్రక్రియ వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనర్, సబ్‌మైనర్ కెనాల్ భూసేకరణ పూర్తి అయితే జిల్లాలో ఆయకట్టు గణనీయంగా పెరిగే అస్కారం ఉందన్నారు. భూసేకరణ పూర్తిచేయడానికి రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కెనాల్ నిర్మించేందుకు కావాల్సిన భూసేకరణ మండలాల వారీగా మండల రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు టీంగా ఏర్పడి భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. కాలువలవలన జరిగే ప్రయోజనాలను వివరిస్తూ భూసేకరణ జరపాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రత్యేకన డిప్యూటి కలెక్టర్ ల్యాండ్ ఆక్యువేషన్ గీత, ఆర్డీఓ సదానందం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణిత ప్రశ్నలదీపికను ఆవిష్కరించిన జిల్లావిద్యాధికారి



గణిత ప్రశ్నల దీపికను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

**గుమ్మడిదల, జనవరి 29, ప్రభాతవార్త:**

సంగారెడ్డిజిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో బుధవారం బొంతపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న గణితం ఎస్ఏ ఎవిఎస్ఎన్ ప్రసాద్ రూపొందించబడిన 10వ తరగతి గణితప్రశ్నల సంకలనదీపికను జిల్లావిద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లావిద్యాశాఖ ఆధ్వర్యంలో ఎవిఎస్ఎన్ ప్రసాద్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి సన్మానించడం జరిగింది. 10వతరగతికి సంబంధించిన గణిత ప్రశ్నల దీపికను అన్ని మండలాల విద్యాధికారులచే జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వపాఠశాలలకు అందజేయడం జరుగుతుందని జిల్లావిద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గణిత ఉపాధ్యాయులు ఈప్రశ్నలనిధిని విద్యార్థులచే అభ్యాసంచేయించి జిల్లాలో గణితశాస్త్రంలో 100శాతం ఉత్తీర్ణులయ్యే విధంగా కృషి చేయవలసిందిగా సూచించారు. ఈకార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ లింబాజీ, సిఎంవో వెంకటేశం, ఎసిజిఈ పండరినాయక్, ఏడి శంకర్, సూపరింటెండెంట్ సురేఖ, ఎంఈవో లు వెంకట్ నర్సింలు, భీమ్‌సింగ్, వెంకటస్వామి, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, తెలం గాణ గణితఫోరం అధ్యక్షులు సిద్ధేశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, పుణ్యానాయక్, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజలరక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

**-సిపి డాక్టర్ అనురాధ**

**సిద్ధిపేట, జనవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

పిల్లల, మహిళల రక్షణకు మేమున్నామని భరోసా కల్పించేలా షీటీమ్, భరోసా స్నేహిత సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సిపి డాక్టర్ అనురాధ ఆదేశించారు. సిపి కార్యాలయంలో బుధవారం షీటీమ్, భరోసా స్నేహిత సిబ్బందితో మహిళల, పిల్లల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిర్యాదు బాక్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. హాట్‌స్పాట్స్ రోజుకు మూడు నాలుగుసార్లు సందర్శించాలన్నారు. హాట్‌స్పాట్‌పై నిఘా మరింత పెంచాలన్నారు. షీటీమ్, భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఫోక్సో కేస్ స్టడీలను తెలియజేసి అవగాహన కల్పించాలన్నారు. ఈవ్‌టీజింగ్ జరిగే హాట్‌స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. షీటీమ్ జిల్లా నంబరు, షీటీమ్ సిబ్బంది నంబర్లు కాలేజీలు, స్కూళ్ల వద్ద పిల్లలకు కనబడేలా చిన్న చిన్న బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని కోమటిచెరువు, పాండవులచెరువు, అక్సి జన్ పార్కు, రాజీవ్ పార్కు. అర్బన్ పార్కు, బస్టాండ్లవద్ద ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీసుస్టేషన్ సిఐ దుర్గ,



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న సిపి డాక్టర్ అనురాధ

సిద్ధిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్ధిపేట భరోసా సెంటర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌షెడ్ చెక్‌డ్యాంలతో భూగర్భ జలాల మెరుగు

**-బిజెపి ఎంపి లక్ష్మణ్**



కోహీర్ మండలం గొటిగార్‌పల్లిలో పర్యటిస్తున్న బిజెపి ఎంపి లక్ష్మణ్

**జహీరాబాద్ (కోహీర్), జనవరి 29, ప్రభాతవార్త:**

వాటర్‌షెడ్ చెక్‌డ్యాంలతో భూగర్భ జలాలు పెరుగుతాయని బిజెపి రాజ్యసభ సభ్యులు ఎ.లక్ష్మణ్, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల పరిధిలోని గొటిగార్‌పల్లిలో వాటర్‌షెడ్ చెక్‌డ్యాంలను పరిశీలించిన సందర్భంగా లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ 2001 ఐఎఎస్ అధికారి హనుమంతరావు కృషితో చెక్‌డ్యాంలు నిర్మించారని గుర్తుచేశారు. చెక్ డ్యాం నిర్మాణంతో వ్యవసాయ భూముల్లో భూగర్భ జలాలు పెరిగి పంటల సాగుకు అవకాశాలు అధికమయ్యాయన్నారు. వాటర్‌షెడ్ చెక్ డ్యాంలను భారతదేశవ్యాప్తంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.

కార్యక్రమంలో మాజీమంత్రి మర్రి శశిధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు అంజి రెడ్డి, జైపాల్‌రెడ్డి, గ్రామ మాజీసర్పంచ్ రాచప్ప తదితరులు పాల్గొన్నారు.

## కూడవెల్లివాగులో భక్తుడు మృతి

**దుబ్బాక (అక్బర్‌పేట-భూంపల్లి)/సిద్ధిపేట అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**

అక్బర్‌పేట-భూంపల్లి మండలపరిధిలోని కూడవెల్లి రామలింగేశ్వరస్వామి జాతరలో అపశృతి నెలకొంది. కూడవెల్లివాగులో పుణ్యస్నానానికి వెళ్లిన యువకుడు వాగులో మునిగి చనిపోయాడు. పోలీసులు గాలింపుచర్యలు చేపట్టారు. మృతుని వివరాలు తెలియరాలేదు.

## సిద్దిపేట పట్టణంలో విషాదం

సిద్ధిపేటపట్టణంలోని శ్రీనగర్‌కాలనీకిచెందిన భార్యాభర్తలు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందడంతో విషాదఛాయలు అలముకున్నాయి. బుధవారం తెల్లవారుజామున సిద్ధిపేటనుంచి కాళేశ్వరంలో పుణస్నానం అచరించడానికి వెళ్తున్న ఆకుల కనకయ్య, భార్య తారలు మృతిచెందారు. సంఘటనలో మరో పలువురికి గాయాలైనట్లు సమాచారం. సిద్ధిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, జనవరి 29, ప్రభాతవార్త:**

చికిత్సపొందుతూ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం...మండలపరిధి గజగట్లపల్లి గ్రామానికిచెందిన రాములు (50), గవ్వలపల్లి సంతకువెళ్లి కూరగాయలు తీసుకొని ఆటోలో ఇంటికి వెళ్తుండగా సంగాయపల్లి శివారువద్ద ఆటో, ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటోలో ఉన్న రాములు ప్రమాదవశాత్తు రోడ్డుపై పడటంతో తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు భాగ్యనగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ రాములు బుధవారం మృతి చెందాడు. మృతుని కుమార్తె బాలమణి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పోటెత్తిన సింగరాయకొండ


గుహలో కొలువుదీరిన నరసింహస్వామి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

**కోహెడ, జనవరి 29, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కూరెల్ల, తంగళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, బస్వాపూర్ గ్రామాలశివారులో జరిగిన ప్రతాపరుద్ర సింగరాయ లక్ష్మీనరసింహస్వామి జాతరకు బుధవారం భక్తులు పోటెత్తారు. ప్రతియేటా పుష్య బహుళ అమావాస్య రోజు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు జరుగుతుంది. స్వామివారిని దర్శించుకోవడానికి లక్షలసంఖ్యలో భక్తులు వచ్చారు. జాతర ప్రాంతంలో తూర్పునుంచి పడమరకు కొండచెరియలు చెట్ల వేళ్ల అంచులను తాకుతూ జాలువారుతూ మోయతుమ్మెదవాగు ఉంటుంది. అందులో స్నానంచేస్తూ పాపాలు హరించడంతోపాటు చర్మవ్యాధులు నశిస్తాయని భక్తుల నమ్మకం, స్నానాలు చేసిన అనంతరం గుట్ట సారికలో ఉన్న స్వామి వారిని దర్శించుకున్నారు. పచ్చనిచెట్లకింద చెలిమెనీటితో వంకాయ,టమటా కూర, చింతపండు చారు చేసుకొని స్వామి వారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. రాత్రి7 అయితే దేవుడికి తలనొప్పి వస్తుందని భక్తుల నమ్మకం. అందుకే వెంటనే భక్తులు అక్కడి నుంచి ఇళ్లకు తిరుగు ప్రయాణమయ్యారు. స్వామివారి గర్భగుడి తమ పంచాయతీ పరిధిలోకి వస్తుదంటూ కూరెల్ల, తంగళ్లపల్లి గ్రామాల మధ్య ఇటీవల గొడవ జరగడంతో తహశీల్దార్ సురేఖ జాతరను పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ అభిలాష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు.

## మల్గిలో ముగిసిన ఉరడమ్మ జాతర

**న్యాల్‌కల్, జనవరి 29, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మల్గిగ్రామంలో ఈనెల 25వ తారీఖున ప్రారంభమైన ఉరడమ్మ లక్ష్మీమాత బోనాల జాతర బుధవారంతో ఘనంగా ముగిసాయి. జాతర ఉత్సవాలు ఘనంగా, ప్రశాంతగా ముగిసేలా గ్రామ మాజీ సర్పంచ్ జెట్గొండ మారుతి, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీపతి శివానంద్, ఆలయ కమిటి సభ్యులు సిద్దారెడ్డి, భూమారెడ్డి, విఠల్, రాజు, సంజురెడ్డి, భీమన్న, అర్జున్, నర్సింహారెడ్డి, దత్తు, మారుతి, కృష్ణ, మహేష్, నగేష్, సునీల్, రాకేష్‌లు తమ వంతు సహకారం అందచేశారు.

## మైత్రి ఫౌండేషన్ సేవలు అభినందనీయం


మాజీ ఐఏఎస్ జయప్రకాష్‌నారాయణతో ట్రస్ట్‌చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్

**గుమ్మడిదల, జనవరి 29, ప్రభాతవార్త:**
మైత్రి ఫౌండేషన్ నిర్వహిస్తున్న విద్య, వైద్యం సేవాకార్యక్రమాలు అభినందనీయమని మాజీ ఐఏఎస్ అధికారి డా.జయప్రకాష్‌నారాయణ ప్రశంసించారు. బుధవారం ట్రస్ట్‌చైర్మన్ చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్ ఆయనను కలిసి ఫౌండేషన్ ద్వారా అందించిన సేవలను వివరించారు. ఈ సందర్భంగా జయప్రకాష్‌నారాయణ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్య, ఆరోగ్యరంగాలు అత్యంతకీలకం అని, మైత్రి ఫౌండేషన్ వీటిపై తీసుకుంటున్న చొరవ ప్రజలకు ఎంతో మేలుచేస్తుందని అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్‌సభ్యులు నవీన్‌సాగర్ పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో ఎస్టీయు ఉపాధ్యాయసంఘ డైరీ ఆవిష్కరణ

**టేక్మాల్, జనవరి 29, ప్రభాతవార్త:**
రాష్ట్రోపాధ్యాయసంఘం టేక్మాల్ మండలశాఖ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం క్యాలెండర్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎల్లుపేట్, కుసంగి, ఎలకుర్తి, టేక్మాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్, అమరేందర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్ టేక్మాల్ మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి, శ్రీధర్ మండలబాధ్యులు సత్యం, అనిల్ గౌడ్, శ్రీకాంత్, పూర్ణచందు, శివ డైరీని బహుకరించారు.

## సైన్స్‌ల్యాబ్ నిర్మాణపనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు


అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**బెజ్జంకి, జనవరి 29, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని గాగిళ్లాపూర్‌గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో రూ.13లక్షల 50వేలతో నూతనంగా నిర్మిస్తున్న సైన్స్‌ల్యాబ్ భవననిర్మాణ పనులను బుధవారం కాంగ్రెస్‌పార్టీ నాయకులు పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే వడ్లూరుకుచెందిన అమ్ముల మంజులకు మంజూరైన రూ.40వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అనంతరం గూడెం గ్రామానికిచెందిన గూడెల్లి కనకయ్య ఇటీవల మృతిచెందగా కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.

కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్‌చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, నాయకులు గూడెల్లి శ్రీకాంత్, బైర సంతోష్, పోతిరెడ్డి మదుసూధన్‌రెడ్డి, ఐలయ్య, అనిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

**గజ్వేల్ టౌన్, జనవరి 29, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఇంటి, నల్లా, ట్రేడ్ లైసెన్స్ పన్నులను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటిపన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్‌లపై వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఆర్ఐ, అడ్మినిస్ట్రేషన్ అధికారి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆత్మీయ సమ్మేళన వేడుకలు

-రానున్న స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి, ఎంపిపి పదవులు ఎస్సీలకు కేటాయించాలి

-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, మాజీసర్పంచి గోదావరి, గోషికె యోహాన్


మాల, మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

**కొల్చారం, జనవరి 29, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన కొల్చారం గ్రామంలోని బాబా గార్డెన్‌లో బుధవారం మాల, మాదిగ, ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సభ మాజీ ఎంపీటీసీ తుడుము రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, మాజీ సర్పంచి గోదావరి, గోషికె యోహాన్‌లు మాట్లాడుతూ 75ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో కొల్చారం మండలంలో ఎస్సీలకు ఇంతవరకు ఎంపీపీ,జెడ్పీటీసీ పదవులు పొందలేక పోయారని, అది రాజకీయనాయకుల లోపమా, అధికారుల లోపమా అని ప్రశ్నించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రిజర్వేషన్లకు తూట్లు పొడిచేవిధంగా రాజకీయ నాయకులు చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు, కొల్చారంమండలంలో ఎంపీపీ,జెడ్పీటీసీ పదవులకు ఎస్సీలు అర్హులు కారా అని ప్రశ్నించారు. రానున్న స్థానిక ఎన్నికలో జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు కేటాయించకపోతే ఉద్యమం ఉప్పెనలా ఎగిసిపడుతుందని వారు డిమాండ్‌చేశారు. ఎస్సీలకు నిర్బంధమైన విద్య అందించాలని, అంబేద్కర్ అభయహస్తం ప్రతి ఇంటికి అందించేవిధంగా చూడాలని, ఎస్సీ భూములకు సంపూర్ణపట్టాలు కలిగించేవిధంగా రాష్ట్రప్రభుత్వం చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పైతర మాజీసర్పంచి వెల్మకన్న ఎల్లేశం, మాజీ ఎంపీటీసీ ఆదాము, కోనాపూర్ మాజీసర్పంచ్ కన్నారం రమేష్, మాజీ సర్పంచ్ కన్నారం దేవదాసు, మాజీ ఉపసర్పంచ్ బాబయ్య, ఎమ్మార్పీఎస్ కార్యదర్శులు ఎర్రోళ్ల సంజీవయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరికెల ప్రవీణ్, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, బంగారిగల్ల దుర్గయ్య, రాజుగారి కృష్ణ, ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్, మాజీ సర్పంచ్ పద్మయ్య, సీనియర్ జర్నలిస్టు గామిని జైపాల్, నాగయ్య భూమయ్య, దాసు, ఎల్లేశం, శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రభాకర్, నర్సింలు, మురుషత్ కిష్టయ్య, పెంటయ్య, పద్మయ్య కుమార్, శ్రీనివాస్ కుమార్, నితిన్, అఖిల్, జాను, ప్రతాపు, రమేష్, రాజు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త:**
వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయరోడ్డు భద్రతమాసోత్సవాల సందర్భంగా బుధవారం ములుగు మండలకేంద్రంలో ఆటోడ్రైవర్లు, యువకులకు, గ్రామప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, మద్యంసేవించి వాహనాలునడుపవద్దన్నారు. రాంగ్‌సైడ్‌డ్రైవింగ్, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, అతివేగం వల్ల ప్రమాదాలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. 18సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ఎవరైనా పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై కేసులు నమోదుచేయడం జరుగుతుందన్నారు. అలాగే వాహనదారులు డ్రైవింగ్‌లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి వుండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ములుగు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యంసేవించి వాహనాలు నడపరాదు


రోడ్డుభద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ చంద్రమోహన్

**జగదేవ్‌పూర్, జనవరి 29, ప్రభాతవార్త:**
మద్యంసేవించి వాహనాలునడిపి ప్రమాదానికి గురికావద్దని జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు. మండలపరిధిలోని చాట్లపల్లిగ్రామంలో రోడ్డు భద్రతనియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా కారుడ్రైవింగ్ చేసేటప్పుడు సీటుబెల్ట్ పెట్టుకోవాలని, మితిమీరినవేగంతో వాహనాలునడిపి విలువైనప్రాణాలను పోగొట్టుకోవద్దన్నారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ పోలీస్ సిబ్బంది లింగం, రవి, గ్రామ ప్రజలు, యువకులు కదుర్ల ఆంజనేయులు, గడ్డం రాజు, దేశాయిరెడ్డి, వర్కొళ్ల సత్యనారాయణ, బరిగె శ్రీను, అజయ్, భూమల్ల రాజు పాల్గొన్నారు.

## సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం

**రాయికోడ్, జనవరి 29, ప్రభాతవార్త:**
సంక్షేమపథకాల అమలులో భాగంగా మండలపరిధిలోని నాగ్వార్ గ్రామంను ఆదర్శం గ్రామంగా ప్రకటించడం పట్ల ఆనందం ఉందని హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. గ్రామంలో 460మంది రైతులకు ఆత్మీయభరోసా, 16 మందికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా, 18మందికి కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయగా 50మందిని ఇందిరమ్మ ఇండ్లకు అర్హులుగా గుర్తించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్,వీరభద్రేశ్వర ఆలయ ధర్మకర్త ఉప్పరి విఠల్, కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్, పండరి, దూలప్ప పాల్గొన్నారు.

## వేతనాలు అందక వెతలు

**చిన్నశంకరంపేట, జనవరి 29, ప్రభాతవార్త:**
ఉపాధి హామీ సిబ్బంది జీతాలు వెంటనే చెల్లించాలని మండల ఈజీఎస్ సిబ్బంది డిమాండ్ చేశారు. బుధవారం ఈజీఎస్‌సిబ్బంది మండలకేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తంచేశారు. గత మూడునెలలుగా వేతనాలురాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈమేరకు ఏపీఎం రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు.

## ఎస్సీవర్గీకరణను ప్రభుత్వం భేషరతుగా అమలుచేయాలి

-మాదిగ ఉపకులాల జేఏసి అధ్యక్షుడు మాసపాక యాదగిరి

**జగదేవ్‌పూర్, జనవరి 29, ప్రభాతవార్త:**
ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం భేషరతుగా అమలు చేయాలని జగదేవ్‌పూర్ మండల మాదిగ ఉపకులాల జేఏసి అధ్యక్షుడు మాసపాక యాదగిరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాట్లపల్లి, తీగుల్‌నర్సాపూర్, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. చాట్లపల్లి నుండి బైక్ ర్యాలీగా డప్పుచప్పుళ్లతో కొండపోచమ్మ ఆలయంకు చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం ఎస్సీ ఎబిసిడివర్గీకరణను వెంటనే అమలు చేయాలని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలో హైద్రాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్‌చేస్తూ లక్షడప్పులు వేలగొంతుల కార్యక్రమం మాదిగ ఉపకులాలప్రజలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పెద్దఎత్తున మాదిగ ఉపకులాల వారు తరలిరావాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ 30సంవత్సరాలనుండి అలుపెరుగని పోరాటం చేసిందని మందకృష్ణ మాదిగను గుర్తించి పద్మశ్రీ అవార్డు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకులు చేబర్తి యాదగిరి, పోసాన్‌పల్లి రాజు, జంగని బాలకృష్ణ, బాబు, పైస స్వామి, ఎమ్మార్పీఎస్ మండలకమిటీ నాయకులు తప్పెట్ల కరుణాకర్, మల్లేశం, మండల కోశాధికారి గడ్డం సురేందర్, చాట్లపల్లి గ్రామ అధ్యక్షుడు సైదిగారి కిరణ్‌కుమార్, తీగుల్‌నర్సాపూర్ గ్రామ అధ్యక్షుడు మాసపాక నర్సింలు, జంగంరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు మర్కుక్ నర్సయ్య, చాట్లపల్లి గ్రామనాయకులు సైదిగారి శ్రీను,యాదగిరి, రాంచంద్రం, నరేష్, పర్శురాములు పాల్గొన్నారు.

## చేబర్తి పెద్ద చెరువులో ప్రత్యేక పూజలు

**మర్కుక్, జనవరి 29, ప్రభాతవార్త:**
కూడవెల్లివాగు జాతర ప్రారంభం సందర్భంగా మండలపరిధిలోని చేబర్తి పెద్దచెరువులో బుధవారం స్థానిక మాజీసర్పంచ్ అశోక్, మాజీ ఉపసర్పంచ్ స్వామి, గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు గ్రామదేవతలకు కొబ్బరికాయలుకొట్టి పూజలుచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూడవెల్లివాగు జన్మస్థలం చేబర్తి పెద్దచెరువు అని, కూడవెల్లి జాతర ప్రారంభం సందర్భంగా చేబర్తి పెద్దచెరువులో పూజలు చేయడం జరిగిందన్నారు. 108ఎకరాలలో పెద్దచెరువు ఉండగా 300ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందని తెలిపారు. ఈప్రాంతాన్ని పర్యాటకప్రాంతంగా తీర్చిదిద్దడంతో పాటు చేబర్తి నుండి గంగాపూర్ వరకు ఉన్న కట్టపై రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చేబర్తి యాదగిరి, స్వేరో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చిన్నికృష్ణ, సారథి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్‌గుప్త, నాయకులు పోయిల బాలస్వామి, జయరాం, జాలని యాదగిరి, నర్సింలు, తిరుపతి, గుడాల నరేష్, కరుణాకర్, సత్యం, గాలేష్, మహేష్ పాల్గొన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు

-ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:**
నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలుగ్రామాల రోడ్లకు బీటీ రోడ్డు వేయడానికి ఏంఎంఆర్ వర్క్స్ జీవో ఆర్‌టినెంబర్ 59 ద్వారా 5కోట్ల 37 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ సంగారెడ్డి రోడ్డు నుంచి వయా రుస్తుంపేట, మూసాపేట్, నాగులపల్లి మీదుగా సికింద్లాపూర్ వరకు గల రోడ్లు 9.53 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. త్వరలో ఈరోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే సునీతారెడ్డి తెలిపారు. ఈగ్రామాలరోడ్లన్నీ బీటీరోడ్లుగా మారితే గ్రామప్రజలకు ప్రయాణికులకు ఎంతో సౌకర్యం ఏర్పడుతుందని ఆమె అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**చిన్నశంకరంపేట, జనవరి 29, ప్రభాతవార్త:**
మండలపరిధి చెన్నాయిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బండారి శివరాములు తల్లి ఎల్లవ్వ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచి పూలపల్లి యాదగిరి యాదవ్, నాయకులు రమేష్, స్వామి, సత్యనారాయణ, నెల్లూరు, వెంకటేశం, మల్లేశం, భూమయ్య, నాగరాజు, పోతరాజు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ములుగు, జనవరి 29, ప్రభాతవార్త:**
ములుగుమండలంలోని కొక్కొండ సబ్‌స్టేషన్ పరిధిలోగల 33కెవి లైన్ మరమ్మతుల కారణంగా ఈనెల 30వ తేదీ గురువారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని ములుగు విద్యుత్‌శాఖ ఏడిఈ తెలిపారు. కొక్కొండ, సింగన్నగూడెం, శ్రీరాంపూర్, కొత్తూర్, బండతిమ్మాపూర్, బండమైలారంతోపాటు సీడ్‌పార్క్ సబ్‌స్టేషన్ పరిధిలోగల పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మంజీరాలో మాఘ అమావాస్య స్నానాలు

**చౌటకూరు, జనవరి 29, ప్రభాతవార్త:**
మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఉమ్మడి పుల్‌కల్‌మండలంలోని ఆయాగ్రామాలనుంచి గ్రామాలశివారులో ప్రవహిస్తున్న మంజీరనదికి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. మండలంలోని శివంపేట శివారులోని నదివంతెన, సరాఫ్‌పల్లి చెక్ డ్యాం,చౌటకూరు గ్రామ శివారులో గల కొన్యాల వంతెన వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## పిల్లలకి ఎక్కువగా ఫైబర్ ఫుడ్ ఇవ్వాలి

**సిద్ధిపేట అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**
పిల్లలకి ఎక్కువగా ఫైబర్ ఫుడ్ ఇవ్వాలని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయిరాం అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించి 232మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సాయిరాం మాట్లాడుతూ చిన్న పిల్లల్లో ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యమన్నారు. ఎక్కువ ఫైబర్ కంటెంట్ ఉండేలాగా ఆహారాన్ని తల్లిదండ్రులు పిల్లలకి ఇవ్వాలన్నారు. పిల్లలు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఉదయం, సాయంత్రం పిల్లలు బ్రెష్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మోతుకు నరేష్‌కుమార్, సాయిచరణ్, తల్లిదండ్రులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

**చిన్నకోడూరు, జనవరి 29, ప్రభాతవార్త:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగకు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ అవార్డు కేటాయించడంతో మండలపరిధిలోని మాచాపూర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారంరాత్రి డప్పుచప్పుళ్లతో భారీర్యాలీ తీసి అంబేద్కర్‌సర్కిల్‌వద్ద టపాసులుపేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ గాజుల బాబు, మాజీ ఎంపిటిసి జమున ఎల్లయ్య, గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గాజుల స్వామి, ఎమ్మార్పీఎస్ గ్రామనాయకులు సుంచు పర్శరయ్య, సుంచు శ్రీనివాస్, గాజుల రవి, గాజుల నందం, గాజల శేఖర్, వడ్డకొండ శ్రవణ్, సుంచు రత్నయ్య, ములుగురి స్వామి, గాజుల గణేష్, గాజుల మహేష్, తిరుపతి, మల్లేశం, శ్రీనివాస్,రాజయ్య, జేరుపోతుల స్వామి పాల్గొన్నారు.

## విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ల అందజేత

**సిద్ధిపేట అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**
సిద్ధిపేట జిల్లాకేంద్రంలోని స్వర్గీయ ప్రొ॥జయశంకర్ మినీస్టేడియంలో గడ్డం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి క్రికెట్ కప్ టోర్నమెంట్ సీజన్-2 పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. టోర్నీలో పాల్గొంటున్నజట్లు రసవత్తరంగా తలపడతున్నాయి. బుధవారం నిర్వహించిన పోటీలలో నాలుగు జట్ల తలపడగా గెలుపొందిన జట్లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లు అందించారు. కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెందిరెడ్డి నరేందర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమబోర్డులో ప్రజాప్రతినిధుల జోక్యం తగదు

**సిద్ధిపేట అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**
నిర్మాణ సంక్షేమబోర్డులో ప్రజాప్రతినిధుల జోక్యం తగదని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో బిఎంఎస్ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘ్ ద్వితీయ రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన డబ్బులను ప్రభుత్వం ఇతర ప్రయోజనాలకు ఖర్చుచేయడం సరికాదన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణించిన, అంగవైకల్యం చెందిన బాధితులకు రూ.5 నుంచి రూ.10లక్షల బీమా అందించాలన్నారు. నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాలన్నారు.60 యేండ్లుదాటిన కార్మికులకు బోర్డునుంచి పెన్షన్ అందించాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి పలు తీర్మానాలు చేశారు.

## ఎమ్మెల్యే సునీతారెడ్డి జోలికివస్తే ఖబర్దార్

**నర్సాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:**
నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిపై అనుచితవాఖ్యలు చేసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు అసత్యపు నిరాధారమైన విమర్శలు వ్యక్తిగత విమర్శలుచేయడం పట్ల టిఆర్ఎస్‌నాయకులు తీవ్రంగాఖండించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డిపై అనుచిత వాఖ్యలుచేస్తె ఊరుకోబోమని దాడులకు ప్రతిదాడులు చేస్తామని నర్సాపూర్ బిఆర్ఎస్‌నాయకులు హెచ్చరించారు. బుధవారం నర్సాపూర్‌లోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నాయకులు చంద్రాగౌడ్, భోగేశ్వర్, సారారామాగౌడ్, సత్యంగౌడ్,నహీం మొద్దీన్, శివకుమార్, వెంకటనర్సింగరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీతారెడ్డి జోలికివస్తే కాంగ్రెస్ నాయకుల్లారా ఖబడ్దార్ అన్నారు. నాలుగు పర్యాయాలుగా నర్సాపూర్ ఎమ్మెల్యేగా ఉన్న ఎమ్మెల్యే సునీతారెడ్డిని నాలుగుసంవత్సరాలు కూడా కాని కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌లకు ఎమ్మెల్యే సునీతారెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. దాడులకుదిగితే మేముకూడా ప్రతిదాడులకు దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సునీతారెడ్డి మాత్రమే ప్రోటోకాల్ ఉంటుందని మీకు ఏ అర్హత ఉందని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రశ్నించారు. వ్యక్తిగత విమర్శలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలన్నారు. అధికారంలో ఉన్నామని అహంకారంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఊరుకోబోమనిఅన్నారు. 13నెలల ప్రజాపాలనలో ప్రజలకు కాంగ్రెస్‌ప్రభుత్వంపై విసుగుపుట్టిందని ఈమేరకు రానున్నకాలంలో కాంగ్రెస్‌పార్టీ అధోగతి పాలవ్వడం ఖాయమనీ వారు ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, ఉమ్లానాయక్,సురేశ్‌గౌడ్, సేనాధిపతి, మూసాపేట రవి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలి

-యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రవి

**గజ్వేల్ టౌన్, జనవరి 29, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్ బాలుర హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతిలు డిమాండ్‌చేశారు. బుధవారం హాస్టళ్లను సందర్శించిన వారు మాట్లాడుతూ నూతన మెనూ మొదలైన కూడా ఇక్కడ అమలుకు నోచుకోలేని పరిస్థితి ఉందన్నారు. విద్యార్థులకు నాసిరకం భోజనం పెడుతున్నారని, బియ్యంలో పురుగులు ఉండడంతో విద్యార్థులు ఉదయం సమయంలో బయట టిఫిన్‌చేసి వస్తున్నారని, నాసిరకం భోజనం పెడుతూ నీళ్ల చారుపోస్తున్నారని, రాత్రి మిగిలినచారు ఉదయం టిఫిన్‌లోకి వాడుతున్నారని అన్నారు. నూతన మెనూ అమలు చేయమంటే డబ్బులు ఎక్కువగా అవుతున్నాయని పాతమెను పెడుతున్నారని తెలిపారు. ఈ హాస్టళ్లలో అధికారుల తనిఖీలు లేవని, వందలమంది ఉన్న విద్యార్థులకు న్యాయం చేయలేని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజేష్, సభ్యుడు నాచారం శేఖర్, డివిజన్ నాయకులు యాదగిరి, సందీప్, నిఖిల్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాలతో ఒప్పందాలు శిక్షణ పరిశోధనలు ప్రోత్సహిస్తాం

**నర్సాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:**
విదేశాలతో ఒప్పందాలు కుదుర్చుకొని శిక్షణ పరిశోధన ప్రోత్సహిస్తామని శ్రీవిష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కివి.విష్ణురాజు అన్నారు. బుధవారం శ్రీ విష్ణు విద్యాలయం సంస్థ ఇంజనీరింగ్ విద్యార్థులు శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ మెకానికల్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులు అధ్యాపకులు జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్పాన్సర్ చేసిన ప్రతిష్ఠ సకురా సైన్స్ చేంజ్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. ఈప్రోగ్రాం ఈనెల జనవరి 19 నుండి 25వరకు జపాన్‌లోని కుమమోటో యూనివర్సిటీలో జరిగింది. ఈ యూనివర్సిటీ ప్రొఫెసర్ షూయిచి టోరీ మార్గదర్శకత్వంలో ఎస్‌విఈఎస్ నుండి 7విద్యార్థులు ఒక అధ్యాపకుడు కలిసిన బృందం వ్యర్థాలు శక్తిగా మార్చిడిచేసే సాంకేతిక పరిశోధనపై శిక్షణలో పాల్గొన్నారు. ఈశిక్షణలో ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి, ఈవ్యర్థాలపై ఉపయోగకరమైన ఉత్పత్తులమార్పిడి వ్యర్థాలను విద్యుత్ ఉత్పత్తిగా మార్పిడి చేసే సౌకర్యాలపై అధ్యయనం చేశారు. ఈప్రోగ్రాంను విజయవంతంగా పూర్తి చేసినందుకు కుమమోటో యూనివర్సిటీతో పరిశోధన సహకారాలు స్థాపించి నందులకు ఎస్‌విఈఎస్ చైర్మన్ విష్ణురాజుతో పాటు వైస్‌చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, సెక్రెటరీ ఆదిత్య విస్సం, రిసెర్చ్ డీన్ డాక్టర్ రాజు ఎడ్ల, డైరెక్టర్ ప్రొఫెసర్ లక్ష్మిప్రసాద్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సంజయ్‌దూబే, డాక్టర్ రాధిక,వరుణ్, బృందాన్ని వారి విజయాలపై అభినందించారు.

# బండి సంజయ్ గద్దర్ గురించి మాట్లాడడం హాస్యాస్పదం

-చిప్పల యాదగిరి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిప్పల యాదగిరి

**గజ్వేల్, జనవరి 29, ప్రభాతవార్త:**
సామాజికన్యాయం కోసం, అణగారిన వర్గాల ఆత్మ గౌరవం కోసం, అణచివేత దోపిడి నిర్మూలనకోసం తన ఆట,పాట,మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన గద్దర్ గురించి కేంద్రప్రభుత్వానికి, పార్టీకి తేడాతెలియని బండి సంజయ్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని తెలంగాణ అంబేద్కర్‌సంఘం ఉమ్మడి మెదక్‌జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరి అన్నారు. బుధవారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారత ప్రజల సాంస్కృతిక ఆటపాటకు చైతన్యంకలిగించిన వ్యక్తిగా గత50సంవత్సరాలు అనేక రూపాల్లో ఉద్యమాలకు ఊపిరిపోసిన వ్యక్తి గద్దర్ అందరికీ ఆదర్శప్రాయుడని అభిప్రాయపడ్డారు. విశ్వరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తనరచనలద్వారా ప్రజలను చైతన్యవంతులను చేస్తే గద్దర్ తన ఆట పాట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని అన్నారు. బిజెపి కేంద్ర సహాయమంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ అవగాహన లేకుండా గద్దర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సుధాకర్, హృదయరంజన్, బాబు పాల్గొన్నారు.

## బోరంచలో ఎమ్మెల్యే దంపతుల పూజలు



బోరంచలో యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులు

**మనూర్, జనవరి 29, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని బోరంచలో మాఘ అమావాస్య పర్వదినాన్ని పురస్క రించుకుని శ్రీశ్రీశ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసన పూజాకార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ధర్మపత్ని పట్లోళ్ల అనుపమరెడ్డితోకలిసి పాల్గొని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి గంగాహారతి, హోమాలు, ప్రత్యేకపూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఆలయానికి నియోజకవర్గపరిధిలోని ఆయాగ్రామా లనుంచి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. మండలపరిధిలోని మైకోడ్‌లో రేవప్పయమందిరంలో మాఘ అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి గ్రామస్థులతోపాటు పరిసరగ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

## కుంభమేళాపై ఖర్గే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: బిజెపి



టేక్మాల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

**టేక్మాల్, జనవరి 29, ప్రభాతవార్త:**
హిందువుల మనోభావాలను దెబ్బతీయద్దని, కుంభమేళా గంగానదిపై ఖర్గే వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికాఅశోక్, బిజెపి మండల అధ్యక్షులు నవీన్‌గుప్తాలు తీవ్రంగా ఖండించారు. కుంభమేళాలో గంగానదిలో మునిగితే పేదరికం పోతుందా అని అడిగిన కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గుప్తా అన్నారు. మేము కుంభమేళా పోతే మీరుగాని మీ ప్రభుత్వంగానీ ఎవరికైనా ఏదైనా సహాయం చేస్తుందా, సబ్సిడీస్తుందా అని ప్రశ్నించారు. మాడబ్బులు మేము పెట్టుకొనిపోయి మాకోసం, మానమ్మకం కోసం, మేము నమ్ముకున్న సనాతనధర్మం కోసం మునుగుతున్నామన్నారు. ఎవరి నమ్మకం వారిది వారి మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన ఖర్గే భక్తులకు క్షమాపణ చెప్పాలన్నారు. కుంభమేళాకు భారీసంఖ్యలో భక్తులు తరలివెళ్తుంటే మీకు వచ్చిన నష్టం ఏందయ్యా? మీరు ఒక హోదాలో ఉండి మీకార్యకర్తలకు నేర్పిస్తున్నది ఇదేనా అని ప్రశ్నించారు. ఎప్పుడు హిందు వుల పండుగలపైన, హిందువులపైన పడి ఏడవటమేనా అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతినేలా మాట్లాడిన ఖర్గే మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీవో కార్యాలయంలో డ్రైవర్లకు వైద్యపరీక్షలు



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఇన్స్పెక్టర్ క్రిస్టోఫర్

**చేర్యాల, జనవరి 29, ప్రభాతవార్త:**
జాతీయరహదారి భద్రతామాసోత్స వాలలో భాగంగా ఆర్డీవో కార్యాల యంలో ఆరోగ్యశిబిరం నిర్వహించి డ్రైవర్లకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. బుధవారం పట్టణంలోని ఆర్టీవో కార్యాలయంలో వివిధ వాహనాల డ్రైవర్లకు చేర్యాల మోటార్‌వెహికిల్ ఇన్స్పెక్టర్ క్రిస్టోఫర్ వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాలి ్సన జాగ్రత్తల గురించి తెలియజేశారు. పరిమితికిమించి సరుకులు కానీ, మనుషులను కానీ తీసు కెళ్ళకూడదని అలాగే మద్యంసేవించి వాహనాలునడపొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎయంవిఐ నేహా, జూనియర్ అసిస్టెంట్ ఎర్రన్నగారి జితేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ విక్టోరియా, రాకేష్‌తోపాటు మోటార్‌వెహికల్ డ్రైవర్లసంఘం వారు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

**ధూళిమిట్ట, జనవరి 29, ప్రభాతవార్త:**
చేర్యాలను రెవెన్యూడివిజన్ చేయాలని నేడు జెఏసి, అఖిలపక్షం ఆధ్వర్యం లో నిర్వహించబోయే ధర్నాను విజయవంతం చేయాలని మండలంలోని తోరా ్నలగ్రామ అఖిలపక్షనాయకులు తెలిపారు. ఈసందర్భంగా బుధవారం గ్రామంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టరును విడుదల చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గోనేపల్లి మల్లేశం, బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు కోల పరుశరాములు నాయకులు తాళ్ళపల్లి బిక్షపతి, ఆకుల కనుకయ్య, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## దేశంలో క్షీణించిన శాంతిభద్రతలు

**-బిఎస్పి జిల్లా ఇంచార్జి మోహన్**

**రాయికోడ్, జనవరి 29, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ పాలిత ప్రాంతాల్లో శాంతిభద్రతలు క్షీణించాయని బహుజన్ సమాజ్ జిల్లా ఇంచార్జి పీపడ్‌పల్లి మోహన్ ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో బిఎస్‌పి నాయకులపై హత్యలు, దాడులు జరుపుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇటీవల హర్యాన రాష్ట్రం బహుజన సమాజ్ పార్టీ కార్యదర్శి హర్‌విలాస్ రజ్జు మాజరా హత్య ఇందుకు నిదర్శమని వాపోయారు. బిఎస్పి పార్టీ ఎదుగుదలను బిజెపి ఓర్వలేక దాడులు చేస్తోందని మండిపడ్డారు. ఆరుమాసాల క్రితం తమిళ నాడు బిఎస్పి చీఫ్ ఆర్మ్ స్ట్రాంగ్‌ను హతమార్చడం జరిగిందని గుర్తుచేశారు. మహానీయుల సిద్ధాంతాలను దేశంలో లేకుండా చేయడానికి బిజెపి కుట్రలు పన్నుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# పాత పంటల జాతర సందడి

**జహీరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని జీడిగడ్డతండాలో బుధవారం పాతపంటల జాతరసందడి నెలకొంది. డిడిఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతినాడు న్యాల్‌కల్ మండలం లోని వడ్డిగ్రామంలో ప్రారంభమైన 25వ పాత పంటల జాతర బుధవారం జీడిగడ్డతండాకు చేరు కుంది. తండాకు చేరుకున్న పాతపంటల జాతరను తండారైతులు, డిడిఎస్ మహిళాసంఘాలబాధ్యులు పాతపంటల విత్తనాలతో అందంగా అలంకరించిన ఎడ్లబండ్లకు పూజాకార్యక్రమాలు నిర్వహించి తండాలో కోలాటాలు ఆడుతూ, లంబాడినృత్యాలు చేస్తూ, జానపదగేయాలు ఆలపిస్తూ నిర్వహించిన ఊరేగింపు ఆకట్టుకుంది. ఈసందర్భంగా డిడిఎస్ బాధ్యులు మాట్లాడుతూ తండావాసులు తమకున్న వ్యవసాయ భూముల్లో కొంతమేర అయినా పాత పంటలను (జొన్న, తొగర్లు, కొర్రలు, సజ్జలు, తైదలు, పెసరి, మినుము, తొగరి లాంటి పంటలను సాగుచేసుకోవాలని సూచించారు. రసా యన ఎరువులతో కాకుండా సేంద్రియ ఎరువులు, పెంట ఎరువులతో పంటలను సాగు చేసుకోవాలని, ఫలితంగా పెట్టుబడులు తగ్గడమే కాకుండా దిగుబడులు పెరుగుతాయని, పంట కల్తీకాదని, పోషక విలువలతో ఉన్న పాత పంటల ఆహారంతో ఆరోగ్యం తమ అదుపులో ఉంటుందని గుర్తు చేశారు. వ్యవసాయభూముల్లో విధిగా మట్టిపరీక్షలు చేయించుకోవాలని, మట్టిపరీక్షలకు అనుగుణంగా పంటలను సాగు చేసుకోవాలని డిడిఎస్, కెవికె పంటయాజమాన్య శాస్త్రవేత్త రమేష్ సూచించారు. పశువులపెంపకంపై రైతులకు తగుసలహాలు అంద చేస్తామన్నారు. అన్ని రకాల పంటలపై రైతులకు సలహాలు, శిక్షణలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో రేణుకబాయి, చుక్కమ్మ, డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.దివ్య, జాతర కో-ఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజుల, గ్రామ సూపర్‌వైజర్ విజయ లక్ష్మి, అల్గోల్ నర్సమ్మ, చిన్ననర్సమ్మ, చంద్రమ్మ, నర్సిములు, ప్రహ్లద్, తండావాసులు పాల్గొన్నారు.



జీడిగడ్డతండాలో పాతపంటల జాతరకు స్వాగతం పలుకుతున్న తండారైతులు

## కాంగ్రెస్ హయాంలోనే మున్సిపాలిటీ అభివృద్ధి

**-మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ దారం శంకర్‌సేట్**



సిసి రోడ్ల పనులను పరిశీలిస్తున్న మున్సిపాల్ మాజీ వైస్‌ఛైర్మన్ దారం శంకర్‌సేట్

**నారాయణఖేడ్, జనవరి 29, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే నారాయణఖేడ్ మున్సిపాలిటీ పట్టణం అన్ని రంగాల్లో, ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి జరిగిందని నారాయణఖేడ్ మున్సిపాలిటీ మాజీ వైస్‌ఛైర్మన్ దారం శంకర్ సేట్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని అప్పారావుకాలనీ, వివేకానందకాలనీల్లో నూతనంగా జరుగుతున్న సిసి రోడ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా శంకర్‌సేట్ మాట్లాడుతూ ప్రజలకు అందు బాటులో ఉంటూ ఆయా కాలనీల్లో సిసి రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణ పనులు త్వరితగతిన జరుగుతున్నాయన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీద, బడుగు, బలహీనవర్గాల కొరకు రాష్ట్రంలో పెద్దసంఖ్యలో ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించారని, ఉచితబస్సు ప్రయాణం తదితర పథకాలు ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌పార్టీ పేదలపార్టీ అని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. అనంతరం పట్టణంలో జరు గుతున్న అభివృద్ధి పనులపై ఆయా కాలనీవాసులతో మాట్లాడారు. ఆయన వెంట హన్మాండ్లు, ఆయా కాలనీవాసులు రాజు, సంగమేశ్వర్, లక్ష్మినారా యణ తదితరులు ఉన్నారు.

## వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి



విద్యార్థులకు రోడ్డు నిబంధనలపై అవగహన కల్పిస్తున్న ఎస్సై శ్రీనివాస్

**కొండపాక, జనవరి 29, ప్రభాతవార్త:**
జాతీయరోడ్డు భద్రతమాసోత్స వాల్లో భాగంగా బుధవారం కొండపాక ఉన్నతపాఠశాల విద్యార్థులకు తనసిబ్బందితో కలిసి కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్‌డ్రైవింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి వివరించారు. మద్యంసేవించి వాహనాలు నడపరాదని, కారు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సీటుబెల్టు పెట్టుకోవాలని, ద్విచక్రవాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపరాదని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడ దని, త్రిబుల్‌రైడింగ్ చేయరాదని, మైనర్‌డ్రైవింగ్ ప్రమాదకరమని వివరిం చారు. కారు లేదా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్, ఆర్‌సి తదితర కాగితాలను ఎప్పుడు వాహనంతో దగ్గర ఉంచు కోవాలని సూచించారు.

## సిర్గాపూర్‌కు ఎంపిఓ బదిలీ

**న్యాల్‌కల్, జనవరి 29, ప్రభాతవార్త:**
మండలపరిషత్‌లో ఎంపిఓగా విధులు నిర్వహిస్తున్న సురేష్‌ను నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలానికి బదిలీచేస్తూ జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా ఉత్తర్వులు జారీచేశారు. మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ అధికారుల ఫిర్యాదు మేరకు బి.సురేష్‌ను సిర్గాపూర్ మండలానికి బదిలీ చేసినట్లు తెలుస్తోంది.

## విద్యార్థులు అన్ని విషయాల్లో ముందుండేలా చూడాలి

**-ఎంఈఓ బచ్చలి సత్తయ్య**

**కొండపాక, జనవరి 29, ప్రభాతవార్త:**
విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వినూత్న పద్ధతులను పాటిస్తూ వారు అన్నివిషయాల్లో ముందుండేలా చూడాలని కుకురూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం కుకునూరుపల్లి మండలపరిధిలోని తిప్పారం ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయులు రూపొందిం చిన క్యాలెండర్‌ను ఆయన కుకునూరుపల్లి ఉన్నతపాఠశాల అవరణలో అవిష్క రించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల పటిష్ఠ తకు ఉపాధ్యాయులు కొత్త కొత్త అలోచనలతో విద్యాబోధన చేస్తే విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా ఉపాధ్యాయులు కార్యక్రమాలను రూపొందించాలని తెలిపారు. పాఠ శాలలో జరిగిన కార్యక్రమాలను, విద్యార్థుల ఫోటోలను సమకూర్చి ప్రత్యే కంగా క్యాలెండర్‌ను తయారుచేసిన తిప్పారం పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజ్‌బహదూర్, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యకృష్ణ, మండల అధ్యక్షుడు రామచంద్రం, జిల్లా కౌన్సిలర్ కొండి మల్లారెడ్డి, తిప్పారం పాఠశాల హెచ్‌ఎం చిల రవి, రామకృష్ణారెడ్డి, అజయ్‌రెడ్డి తదితర ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## ఈస్టర్‌గుట్ట నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ జడ్పీటిసి



ఈస్టర్‌గుట్ట నిర్మాణపనులను పరిశీలిస్తున్న మాజీ జడ్పీటిసి సభ్యులు స్వప్నభాస్కర్

**న్యాల్‌కల్, జనవరి 29, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని హద్నూర్ గ్రామంలో గంగ్వార్-అల్లాదుర్గం రోడ్డు పక్కలో నిర్మిస్తున్న ఈస్టర్‌గుట్ట నిర్మాణపనులను బుధవారం మాజీ జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్నభాస్కర్ పరిశీలించారు. ఈస్టర్‌గుట్ట వద్ద ఫిబ్రవరి 21,22,23వ తారీఖులలో నిర్వహించే క్రైస్తవ ఉజ్జీవకూటముల జాతర ఉత్సవపనులపై స్వప్నభాస్కర్ ఆరాతీశారు. జాతరకు చేరుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా తగు ఏర్పాట్లుచేయాలని నిర్వాహకులకు సూచించారు. జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసేలా తనవంతు సహకారం అందిస్తామని నిర్వా హకులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో నిర్వాహకులు స్వామిదాస్, నర్సిములు, సుందర్, ఆనందం, ప్రణీత్, రోషన్, సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమబోర్డులో ప్రజాప్రతినిధుల జోక్యం తగదు




మహాసభలో మాట్లాడుతున్న దృశ్యం

**సిద్ధిపేట అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**
నిర్మాణ సంక్షేమబోర్డులో ప్రజాప్రతినిధుల జోక్యం తగదని బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో బిఎంఎస్ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘ్ ద్వితీయ రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన డబ్బులను ప్రభుత్వం ఇతర ప్రయోజనాలకు ఖర్చు చేయడం సరికాదన్నారు. ప్రమాదవశాత్తు కార్మికులు మరణించిన, అంగవైకల్యం చెందిన బాధితులకు రూ.5 నుంచి రూ.10లక్షల బీమా అందించాలన్నారు. నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల పిల్లలకు ఉచితవిద్య, వైద్యం అందించాలన్నారు. 60 యేండ్లు దాటిన కార్మికులకు బోర్డు నుంచి పెన్షన్ అందించాలన్నారు. సమావేశంలో సంబంధింత తీర్మానాలు చేశారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన అధికారులు




గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలిస్తున్న అధికారులు

**చౌటకూరు, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ వసతిగృహాన్ని మంగళవారం రాత్రికి అధికా రులు పరిశీలించారు. వసతిగృహంలో నెలకొన్న సమస్యలపై అధికారులు ఆరాతీశారు.

వసతిగృహంలో భోజనం బాగాలేదంటూ విద్యార్థులు గతరెండు రోజులుగా నిరసన వ్యక్తంచేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆర్‌డిఓ పాండు చౌటకూరు తహసీల్దార్ మన్నె కిరణ్ కుమార్‌తో కలిసి మంగళవారం రాత్రికి ఆకస్మికంగా చేరుకుని పరిస్థితిని పరిశీలించి విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

బుధవారం ఇంచార్జి ఎంపిడిఓ రామలింగం పాఠశాలకు చేరుకుని విద్యార్థులను ఆరాతీయగా అన్నం తినేందుకు ఇబ్బందిగా ఉందని ఎంపిడిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఉప్పునీటితో వంటలు వండుతున్నారని, దీంతో అన్నం మెత్తగా ఉడికి తినేందుకు వీలులేకుండా పోతోందని విద్యా ర్థులు విచారం వ్యక్తంచేశారు. వసతిగృహానికి మంజీర కనెక్షన్ ఉన్నా నీటిసరఫరా కావడంలేదని, మంజీరనీరు సరఫరా అయ్యేలా చూడాలని విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

**-అంగన్‌వాడి కేంద్రం తనిఖీ...**
వెండికోల్ అంగన్‌వాడి కేంద్రాన్ని ఎంపిడిఓ రామలింగం తనిఖీ చేశారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనసమయంలో వండిన కూర, అన్నం తదితర ఆహార పదార్థాలను పరిశీలించారు. అంగన్‌వాడి బాధ్యులు సమయపాలన పాటించాలని ఎంపిడిఓ సిబ్బందికి సూచించారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**సిద్ధిపేట అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**
పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజేందర్‌రెడ్డి, సుంచు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో డిటివోను కలిసిన అనంతరం వారు మాట్లా డారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్, జిపిఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్, సరెండర్ ఇతర బకాయిలు వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్షరూపాయలపై బిల్లులు విడుదల చేయక పోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడతున్నారని తెలిపారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు. అనంతరం టిపిటిఎఫ్ డైరీని డిటివోకు అందజేశారు.

## గద్దరన్నపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్ధిపేట రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:**
ప్రజాయుద్ధనౌక గద్దరన్నపై కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌చేసిన అసంబద్ధమైన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించు కోవాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు శ్రీహరియాదవ్, ఆస లక్ష్మణ్, మెట్ల శంకర్, ఎస్వి శ్రీకాంత్, పి.శంకర్, భీమ్‌శేఖర్, తుక్కోజి గూడ సతీష్‌లు డిమాండ్‌చేశారు. ఈనెల 31న గద్దరన్న 77వ జయంతి ఉత్సవం వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. జీవితాంతం ప్రజల విముక్తికోసం, నవసమాజనిర్మాణంకోసం గద్దరన్న పోరాటం చేశారని గుర్తుచేశారు. గద్దరన్న ఏనాడు అవార్డులకోసం పనిచేయలేద న్నారు. మౌలిక వసతులు, మానవ విలువలు అందేవరకు గద్దరన్న ప్రజలగుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోతారని తెలిపారు. గద్దరన్నపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలన్నారు. ఈనెల 31న రవీంద్రభారతిలో జరిగే గద్దరన్న 77వ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. గద్దరన్న జయంతిని ప్రభుత్వమే ఆధికారికంగా జరపాలన్నారు.

## విద్యార్థుల జాతర సందర్శన




జాతర సందర్శనలో పాల్గొన్న విద్యార్థుల దృశ్యం

**హుస్నాబాద్‌టౌన్, జనవరి 29, ప్రభాతవార్త:**
హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం కోహెడమండలంలో జరి గిన సింగరాయ జాతరను సందర్శించారు. ఈసందర్భంగా వారు ట్రాఫిక్‌నియంత్రణలో పోలీసులకు సహకరించినట్లు కళాశాల ప్రిన్సి పాల్ విజయగిరి బిక్షపతి తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతరల సందర్శనల వల్ల విద్యార్థులకు మన ఆచార వ్యవహారాలు అర్థమౌతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డి నేటర్ డాక్టర్ బి.నయనాదేవి, కుమారస్వామి, బాలరాజు, సబీ, ఫాతిమా, విజయ, అనిత, రాజ్యలక్ష్మి, పరశురాం, శ్రీనివాస్, రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం

**హుస్నాబాద్‌టౌన్, జనవరి 29, ప్రభాతవార్త:**
పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో కోహెడమండలంలో జరిగే సింగరాయజాతరకు వెళ్లే భక్తులతోపాటు పట్టణప్రజలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని పట్టణంలోని వ్యాపారస్థులంతా కలసి నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమం తమ సేవాసమితి ఆధ్వర్యం లో ప్రతి నెల అమావాస్య రోజున నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కొండ రవిందర్, నీరుమల్ల నాగరాజు, శేఖర్, మహేందర్, రవి, భద్రయ్య, లక్ష్మినారాయణ, రాజు, సంపత్, కుమార్, సుధాకర్, రవిందర్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## వేంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి విరాళం

**హుస్నాబాద్ రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ పట్టణకేంద్రంలో నిర్మిస్తున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం పట్టణంలోని సురక్ష ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ అనిత, డాక్టర్ ధర్మానాయక్‌లు రూ.30వేల ఆర్థికసహాయం అందించి నట్లు ఆలయనిర్మాణ కమిటీసభ్యులు తెలిపారు. ఈసందర్భంగా విరాళం అందించిన డాక్టర్ అనిత, ధర్మలకు కమిటీసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి, వారి కుటుంబసభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని వేడుకోవడంతోపాటు ఆలయనిర్మాణానికి ఎవరైనా విరాళం ఇవ్వాలనుకునే భక్తులు ముందుకొచ్చి సహకరించాలని కోరారు.

## అర్హులకే సంక్షేమ పథకాలు అందించాలి

**హుస్నాబాద్ రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:**
మార్పు పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయభరోసా పథకాలలో అధికారపార్టీకి చెందిన నాయకులతోపాటు కాంగ్రెస్‌నాయకులు చెప్పినవారికి మాత్రమే ఇస్తున్నారని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం పట్టణకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి సంక్షేమపథకాలను ఈసర్వే ద్వారానే లబ్దిదారులకు అందిస్తా మని చెప్పిందని గుర్తుచేయడంతోపాటు మళ్లీ,మళ్లీ సర్వేలు, దరఖాస్తులు తీసుకోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు.

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నాలుగురోజుల గ్రామసభల్లో దరఖాస్తులు తీసుకున్న ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులనుగుర్తించి వారికే పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. మండలంలోని మీర్జాపూర్ గ్రామానికిచెందిన ముదురుకోల సమ్మయ్య అనే వ్యక్తికి పక్షవాతం వచ్చి బాధపడుతుండగా అతని భార్య రెండుచేతులు విరిగాయని వారికి ఒక్కగుంట భూమికూడాలేదని అలాం టివారికి ఆత్మీయభరోసాతోపాటు పథకాలనందించి ఆదుకోవాలన్నారు.

## మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**-రూ.55వేల బాండు అందజేత**

**కొండపాక, జనవరి 29, ప్రభాతవార్త:**
వారంరోజుల క్రితం దమ్మక్కపల్లి గ్రామానికి చెందిన మల్లేశం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తనతోటి 10వ తరగతి చదివిన 2000-2001 మిలినియం బ్యాచ్ విద్యార్థులంతా కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. తమతోటి విద్యార్థి మృతిచెందడంతో కొంతమంది స్నేహతులు కలిసి మృతుడు మల్లేశం కూతురుకు బుధవారం రూ.55వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్‌చేసి ఆబాండును అందించారు. అపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి మేమున్నామనే ధీమాను ఆకుటుంబానికి అందించి మానవత్వం చాటుకున్నారు. మల్లేశం మృతిచెందడం బాధకరమన్నారు. కార్య క్రమంలో కొమ్ము వెంకటరమణ, అంబటి బాలచంద్రంగౌడ్, రేపాక స్వామి, జంజీరేపు నర్సింలు, ఉపేందర్, నల్ల రమేష్, బుద్ధి శ్రీనివాస్, కొమ్ము కనకరాజు, గుమ్మడిదల కృష్ణ, మహేందర్, కొలు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.